వర్షాకాలంలో నీరునిలిచే ప్రాంతాలను పరిశీలిస్తున్న మున్సిపాలిటీ కమిషనర్ వెంకటేశ్వర్‌నాయక్

వర్షపు నీటి నిల్వల ప్రాంతాలను గుర్తించాలి

దుండిగల్, ఫిబ్రవరి 5: దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో కమిషనర్ ఎన్.వెంకటేశ్వర్‌నాయక్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా వానకాలంలో నీరునిలిచే ప్రాంతాలను ఆయన పరిశీలించారు. బహదూర్‌పల్లి వైన్స్, టెక్ మహీంద్ర, గండి మైసమ్మ చౌరస్తా, సారేగూడెం బస్టాప్, గాగిల్లాపూర్‌లోని చైతన్యకాలనీ, బౌరంపేట, మల్లంపేట, దుండిగల్ ప్రాంతాల్లోని వర్షపునీరు నిలిచే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం కమిషనర్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజలు ఇబ్బంది పడకుండా వాటర్ లాగిన్ ఏరియాలను గుర్తించి నీరు నిల్వ కాకుండా ప్రణాళికలు రూపొందించి, పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ ఇంజినీర్ బి.సురేందర్‌నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ నిషేధంపై గడువు ఇవ్వాలి

కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న వ్యాపారులు

దుండిగల్, ఫిబ్రవరి 5 : కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ కవర్ల నిషేధంపై కొన్ని రోజులు గడువు ఇవ్వాలని కొంపల్లి మార్కెట్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ కమిషనర్ కృష్ణారెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఇటీవల కమిషనర్ కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించాలని ఆదేశాలు జారీ చేయడంతో ఆయా షాపుల నిర్వాహకులు కమిషనర్‌ను కలిసి కొంత గడువు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మరో 15 రోజుల్లో పూర్తిగా ప్లాస్టిక్ కవర్లను నిషేధించేందుకు తమకు సహకరించాలని లేనిపక్షంలో చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని కమిషనర్ సూచించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు టి.బాలరాజ్, పి.అనిల్‌కుమార్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బి.రమేశ్, జాయింట్ సెక్రటరీ పి.జగన్నాథరాజు, కార్యనిర్వాహక సభ్యులు ఎస్.వెంకటేశ్, ఎం.కృష్ణ, రూపం పాల్గొన్నారు.

రక్తదానం చేయడం అభినందనీయం

విద్యార్థులు రక్తదానం చేయడం అభినందనీయమని కూకట్‌పల్లి సిద్దార్థ కళాశాల ప్రెసిడెంట్ భాస్కర్‌రావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి డిగ్రీ, కోఎడ్, ఉమెన్స్ కళాశాల విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ శిబిరంలో 100 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు మధుసూదన్‌రావు, అరవింద్‌రావు, ప్రిన్సిపాల్స్ ఎ. పద్మప్రియ, ఎన్.చంద్రశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 5

పేదలకు ఉపయోగంలేని బడ్జెట్

మియాపూర్ , ఫిబ్రవరి 5 : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పేదలు, సహ కార్మికులకు ఏమాత్రం ఉపయోగకరంగా లేదని ఏఐసీటీయూ గ్రేటర్ కార్యదర్శి దానయ్య పేర్కొన్నారు. ప్రైవేటీకరణకు ఊతం ఇచ్చేలా ఉన్న ఈ బడ్జెట్‌ను తాము వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఐసీటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మియాపూర్ డివిజన్‌లో కేంద్ర బడ్జెట్‌పై బుధవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ విదేశీ కంపెనీలకు ఊతం ఇచ్చేలా ఉన్నదని, కార్మికుల వేతనాలు పెంచితే ఆదాయం పెరుగుతుందని, రూ. 26 వేల కనీస వేతనం గురించి బడ్జెట్‌లో ప్రస్తావన లేకపోవటం దుర్మార్గమన్నారు. పేదలు కార్మికులకు అనుకూలమైన బడ్జెట్‌ను తయారు చేయాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు రమేశ్, తాండ్ర కళావతి, దశరథ్‌నాయక్, శివానీ, నారాయణ, రాజు, దేవేందర్, రాములు, జగదీశ్ పాల్గొన్నారు.

ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేయాలి

ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

సాంస్కృతిక ప్రదర్శనకు మద్దతు తెలుపుతున్న కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఎమ్మార్పీఎస్ నేతలు

కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 5 : తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను వెంటనే అమలు చేయాలని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం కూకట్‌పల్లి అంబేద్కర్ వై జంక్షన్‌లో...నగరంలో ఈ నెల 7న ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే లక్ష డప్పులు, వేల గొంతులు మాదిగల భారీ సాంస్కృతిక ప్రదర్శనకు కూకట్‌పల్లి ఎమ్మెల్యే మద్దతు తెలిపారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణకు ఆమోదించి యేడాదైనా రేవంత్‌రెడ్డి సర్కార్ వర్గీకరణను అమలు చేయడం లేదని విమర్శించారు. వర్గీకరణ బిల్లు ఎప్పుడు అమలు చేస్తారో స్పష్టత ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి ఎమ్మార్పీఎస్ ఇన్‌చార్జి శ్రీనివాస్, మాదిగలు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు

ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును కలిసిన ప్రజలు

దుండిగల్, ఫిబ్రవరి 5 : ప్రజా సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నామని ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ, బీఆర్‌ఎస్ పార్టీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు శంభీపూర్‌రాజు అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధి, శంభీపూర్‌లోని ఆయన కార్యాలయంలో బుధవారం నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజును మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను వివరించి, పరిష్కరించాలని వారు కోరారు. ఇందుకు ఎమ్మెల్సీ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ నెల 15 నుంచి 18వ తేదీ వరకు మెట్కాన్‌గూడా గాజులరామారంలో నిర్వహించే శ్రీ మల్లికార్జున స్వామివారి ఆలయ జాతర మహోత్సవంలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్సీకి అందజేశారు.

ఎమ్మెల్యే వివేకానంద్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధన్‌రాజుయాదవ్, బౌరంపేట మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు మురళీ యాదవ్, రవికాంత్ తదితరులు

ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసి శుభాకాంక్షలు తెలుపుతున్న నిజాంపేట్ కార్పొరేషన్, శ్రీసాయినగర్ బీఆర్‌ఎస్ నేతలు

ఎమ్మెల్యే వివేకానంద్‌ను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు చంద్రగిరి సతీశ్ తదితరులు

ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు అభినందనల వెల్లువ

దుండిగల్, ఫిబ్రవరి5: శాసనసభలో బీఆర్‌ఎస్ పార్టీ విప్‌గా నియమితులైన కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌కు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా గురువారం ఆయన నివాసంతో పాటు పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పార్టీ శ్రేణులు వివేకానంద్‌ను కలిసి పూలబొకేలతో అభినందనలు తెలియజేశారు.

కేపీవీ అభిమాని, జై గౌడ్ ఉద్యమం రాష్ట్ర అధికార ప్రతినిధి బీసు వెంకటేశంగౌడ్ ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్‌ను పేట్‌బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట జాను ఉన్నారు.

- జీడిమెట్ల, ఫిబ్రవరి 5

ఎమ్మెల్యేను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును హైదర్‌నగర్, మియాపూర్, ఆల్విన్ కాలనీ డివిజన్లకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు కలిశారు. హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట రోడ్డులోని సెవెన్ హిల్స్ వేంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేందుకు బుధవారం వచ్చిన ఎమ్మెల్యేను నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు.

- మియాపూర్ , ఫిబ్రవరి 5

సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరం

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరంలాంటిదని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేపీహెచ్‌బీ కాలనీకి చెందిన ఎం. విజయలక్ష్మీకి రూ.2 లక్షల సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఆయన వెంట బీఆర్‌ఎస్ పార్టీ నేతలు ఉన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 5

ఆలయంలో ఎమ్మెల్యే పూజలు

కూకట్‌పల్లి ప్రశాంత్‌నగర్‌లోని ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. బుధవారం జరిగిన వేడుకల్లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పాల్గొని పూజలు చేశారు. ఆయన వెంట కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ సభ్యులు ఉన్నారు.

- కేపీహెచ్‌బీ కాలనీ, ఫిబ్రవరి 5

నేడు కరెంట్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, ఫిబ్రవరి 5 : వసంతనగర్ కాలనీ సెక్షన్ పరిధిలో విద్యుత్‌లైన్ మరమ్మతుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ వాణి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు వసంతనగర్ కాలనీ, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్–2, సర్దార్‌పటేల్ నగర్, ఎస్‌ఎస్ కాలనీ, ధర్మారెడ్డి కాలనీ ఫేజ్–2 పరిసర ప్రాంతాల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు భగత్‌సింగ్‌నగర్, సర్దార్‌పటేల్ నగర్ పరిసర ప్రాంతాల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు గోకుల్‌ప్లాట్స్, కేపీహెచ్‌బీ కాలనీ 6వ ఫేజ్, సాయినగర్ కాలనీ, సర్దార్‌పటేల్ నగర్ పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోతుందన్నారు. విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

దేవాదాయ శాఖ ఆధీనంలోకి అమ్మవారి ఆలయాలు

కట్టమైసమ్మ ఆలయం హుండీలకు సీలు వేస్తున్న దేవాదాయ శాఖ అధికారులు

దుండిగల్,ఫిబ్రవరి 5: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం సర్కిల్, సూరారం డివిజన్ పరిధిలోని సూరారం కట్టమైసమ్మతల్లి, రేణుకాఎల్లమ్మ తల్లి ఆలయాలను దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. బుధవారం పోలీస్‌బందోబస్తు మధ్య ఆలయానికి చేరుకున్న దేవాదాయ శాఖ కమిషనర్ శేఖర్, ఇన్‌స్పెక్టర్ ప్రణీత్‌కుమార్ ఇదే విషయాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులకు వివరించారు. ఇక నుంచి ఆలయానికి సంబంధించిన వేడుకలు, ఆదాయ వ్యయాలు తామే నిర్వహిస్తామని స్పష్టం చేశారు. ఆలయాల హుండీలకు సీలు వేశారు. ఈ నెల 8నుంచి 12వ తేదీ వరకు జరుగనున్న జాతరను ఆలయ కమిటే నిర్వహిస్తుందని, కేవలం హుండీలను మాత్రమే తమ ఆధీనంలో ఉంచుకుంటామన్నారు. మరో వైపు ఆలయ ఈవో జగద్గిరిగుట్ట వేంకటేశ్వరస్వామి ఆలయం ఈవోగా పనిచేస్తున్న జైకృష్ణమాచార్యులను నియమించారు.

చిత్తారమ్మ ఆలయాన్ని కాదని...

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో అతిపెద్ద ఆలయంగా వెలుగొందుతున్న గాజులరామారం చిత్తారమ్మ ఆలయాన్ని కాదని అతిచిన్న ఆలయమైన కట్టమైసమ్మతల్లి ఆలయాన్ని దేవాదాయశాఖ తమ ఆధీనంలోకి తీసుకోవడం పట్ల భక్తులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. చిత్తారమ్మజాతరకు లక్షల్లో భక్తుల ద్వారా కోట్లల్లో ఆదాయం లభిస్తుందని, అయితే 50ఏండ్లుగా ఒక్కరే పాలకవర్గం చైర్మన్‌గా ఉండటంతో ఆదాయ వ్యయాలు బయటకు పొక్కనీయడం లేదనే ఆరోపణలు ఉన్నాయి. చిత్తారమ్మ ఆలయాన్ని కాదని లక్షల్లో ఆదాయం కల్గిన కట్టమైసమ్మ గుడిని దేవాదాయ శాఖ పరిధిలోకి తీసుకోవడం పట్ల సర్వత్రా ఆశ్చర్యం వ్యక్తం అవుతుంది.

క్యాన్సర్‌ను మొదటి దశలో గుర్తించాలి

క్యాన్సర్‌డే పాల్గొన్న వైద్యులు, క్యాన్సర్‌ను జయించిన వారు

మాదాపూర్, ఫిబ్రవరి 5 : క్యాన్సర్ వచ్చిందని భయపడద్దని కిమ్స్ దవాఖాన ఆంకాలజీ వైద్యురాలు జ్యోత్స్న అన్నారు. అంతర్జాతీయత క్యాన్సర్ డేను పురస్కరించుకుని కొండాపూర్‌లోని కిమ్స్ దవాఖానలో బుధవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దవాఖాన ఆంకాలజీ విభాగం వైద్యులు హర్ష తాళ్లూరి, రమ్యతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. క్యాన్సర్ అనగానే ప్రతి ఒక్కరూ భయాందోళనకు లోనవుతారని, వ్యాధిని మొదటి దశలో గుర్తిస్తే నయం చేసుకోవచ్చన్నారు. రోగి మానసికంగా దృఢంగా ఉండాలని, చికిత్సతో పాటు కుటుంబం, సమాజం నుంచి లభించే మద్దతు అవసరమన్నారు.

8న శామీర్‌పేటలో జాబ్ మేళా

శామీర్‌పేట, ఫిబ్రవరి 5: నిరుద్యోగ యువతి యువకులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని ఎం పీడీవో మమతాబాయి బుధవారం కోరారు. ఈ నెల 8న ఉదయం 10 గంటలకు శామీర్‌పేట మండల పరిషత్ కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తామన్నారు. మండల పరధిలోని 7గ్రామ పంచాయతీలో 18 నుంచి 30లోపు మధ్య వయస్సు ఉనన్న యువతి, యువకులు అర్హులన్నారు. పూర్తి వివరాల కోసం మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

IN THE COURT OF THE HON'BLE II ADJ CUM I M S J CUM II ADDL. FAMILY COURT JUDGE MEDCHAL - MALKAJGIRI DISTRICT, AT: MEDCHAL
G.W.O. P. No. 41 OF 2024

BETWEEN:
1. Bolleddu Krishnaveni and another ...Petitioners
AND
All Concern ...Respondents

NOTICE

Please take notice that the above named Plaintiffs filed a suit seeking permission to sell the minor share in the plot No. 647/part admeasuring Sq. 170 yards situated at Gurukrupa Housing colony at Athvelly Village, Medchal Mandal, Medchal-Malkajgiri District which is standing in the name of late Bolleddu Ramarao who died intestate, against **All Concerned** and the above said suit is posted to **20-02-2025** for appearance and objections if any from whomsoever it concerned. Therefore I, hereby requested to whomsoever it may concern to appear in the above said suit either in person or through an Advocate **on 20-02-2025 at 10.30 A.M** before the Hon'ble II ADJ cum I MSJ cum II ADDL. Family Court Judge Medchal - Malkajgiri District at Medchal otherwise the matter will be decided in your absence as per Law.

// BY ORDER OF THE COURT//
S. LINGA REDDY, Advocate,
Office at Door No. 2-101, Beside S.R.O. SURARAM X ROADS, Quthbullapur M & Circle, GHMC,Cell No. 9247279850.

ఈఎస్‌ఐ ఉద్యోగుల నిరసన

జీడిమెట్ల, ఫిబ్రవరి 5 : ప్రతిపాదిత ఈఎస్‌ఐ సొసైటీ ఏర్పాటును వ్యతిరేకిస్తూ బుధవారం షాపూర్‌నగర్‌లో ఉన్న జీడిమెట్ల ఈఎస్‌ఐ 1, 2 డిస్పెన్సరీ వద్ద ఉద్యోగులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈఎస్‌ఐ రాష్ట్ర సేవల ఉద్యోగులు ప్రభుత్వాన్ని తగిన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఉద్యోగ భద్రత, పరిపాలనా స్పష్టతను కల్పించాలని కోరారు. ఆరోగ్య సేవల్లో అంతరాయం రాకుండా చూసి ప్రభుత్వ రంగ ఉద్యోగుల హితాన్ని కాపాడేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం తొమ్మిదో రోజుకు చేరుకున్న ఈ నిరసనకు టీఎన్‌జీవో యూనియన్ సెంట్రల్ ఫోరం, టీఎన్‌జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా, ఈఎస్‌ఐ జేఏసీ వంటి ఉద్యోగ సంఘాలు మద్దతు తెలిపాయి. ఈ కార్యక్రమంలో ఈఎస్‌ఐ ఉద్యోగులు పాల్గొన్నారు.

జీడిమెట్ల ఈఎస్‌ఐ డిస్పెన్సరీ వద్ద నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

అగ్ని ప్రమాదంతో దగ్ధమైన గుడిసెలు

దగ్ధమవుతున్న గుడిసెలు

కొండాపూర్, ఫిబ్రవరి 5 : లింగంపల్లి రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫాం నెంబర్ 6 సమీపంలోని గుడిసెల్లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని లింగంపల్లి రైల్వేస్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన ఉన్న గుడిసెల్లో బుధవారం ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గుడిసెలు కాలిబూడిదయ్యాయి. రోజు వారీ కూలీలు స్టేషన్ సమీపంలో గుడిసెలు వేసుకుని జీవనం సాగిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పేశారు. ప్రమాదంలో గుడిసెలు పూర్తిగా కాలిపోయాయి. ప్రమాదంలో ఎవ్వరికి ఎలాంటి ఇబ్బందులు చోటుచేసుకోలేదు.

ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌లో ..

మూసాపేట, ఫిబ్రవరి5: కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కైత్లాపూర్ టీ టైం, ఫాస్ట్ ఫుడ్ సెంటర్‌లో బుధవారం అగ్నిప్రమాదం సంభవించింది. ఫైర్ ఆఫీసర్ జగన్‌మోహన్ తెలిపిన వివరాల ప్రకారం.. కృష్ణ అనే వ్యక్తి కైత్లాపూర్‌లో టీ టైం, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నాడు. బుధవారం సాయంత్రం ఫాస్ట్‌ఫుడ్ చేసేందుకు మాస్టర్ గ్యాస్ వెలిగిస్తుండగా సిలిండర్ నుంచి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. దీంతో మంటలు చెలరేగి షెడ్ మొత్తం పూర్తిగా దగ్ధమైంది. నిర్వాహకులు కూకట్‌పల్లి పోలీసులు, అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించడంతో అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ఫైర్ ఇంజన్ సాయంతో మంటలను అదుపు చేశారు. ఎలాంటి ప్రాణనష్టం జరుగలేదు. ఘటనా స్థలాన్ని కూకట్‌పల్లి ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ ముత్తు పరిశీలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

దగ్ధమైన షెడ్

GENERAL PUBLIC NOTICE

This is to inform the General Public that Sri. Eega Kannaiah filed O.S. No. 720 of 2004 on the file of Hon'ble VI Additional Senior Civil Judge, Medchal, Ranga Reddy District, presently Medchal-Malkajgiri District against Mari Bikshapathi & others seeking pereptual injunction in respect of agricultural lands admeasuring Ac 3.03 In Sy. No. 64/ఆ,99,100/ఆ,101/అ,102/ఈ situated at Suraram Mr. Mari Bikshapathi was set exparte and filed I.A. No. 76 of 2015 in O.S. No. 720 of 2004. The same was dismissed vide Order Dt. 25.07.2017. Aggrieved by the same, Mari Bikshapathi filed C.R.P. No. 3971 of 2017 before the Hon'ble High Court for the State of Telangana.

On 25.11.2024, the Hon'ble High Court was pleased to dismiss the C.R.P. No. 3971/2017 and the Order in I.A. No. 76 of 2015 in O.S. No. 720 of 2004 became final as unchallenged. As such, Mari Bikshapathi has no right or title over the agricultural lands admeasuring Ac 3.03 In Sy. No. 64/ఆ,99,100/ఆ,101/అ,102/ఈ situated at Suraram as confirmed by the Hon'ble High Court vide C.R.P. No. 3971/2017 vide Order Dt. 25.11.2024.

Therefore, the General Public are hereby cautioned not to enter into any registered or unregistered transcations with Mari Bikshapathi in respect of agricultural lands admeasuring Ac.3.03 In Sy. No. 64/ఆ,99, 100/ఆ, 101/అ, 102/ఈ situated at Suraram

V. YADU KRISHNA SAINATH,
Advocate,B. Tech., LLB
Villa No.4, Panchavati, H.No.8-2-293/15/B/4, Road No.14, Banjara Hills, Hyderabad-500 034,Ph: 7893372251

కేంద్ర బడ్జెట్ కేటాయింపుల్లో తెలంగాణపై నిర్లక్ష్యం

కార్మిక సంఘాల నిరసన ర్యాలీ..

నిరసన ర్యాలీలో పాల్గొన్న కూనశ్రీశైలంగౌడ్ తదితరులు

దుండిగల్,ఫిబ్రవరి 5ఃకేంద్రప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రం పట్లశీత కన్ను వేయడం పట్ల బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్‌నగర్ రైతు బజార్ నుండి ఉషోదయ టవర్స్ వరకు వామపక్ష కార్మిక సంఘాల నిరసన ర్యాలీ నిర్వహించాయి.ఇందులో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ,హెచ్‌ఎంఎస్,సీఐటీయూ,టీయూసీఐ,ఐఎఫ్‌టీయూ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ నిరసన ర్యాలీలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలంగౌడ్,ఐఎన్‌టీయూసీ నాయకులు గుంజ శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా శ్రీశైలంగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వ బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగిందన్నారు.కేవలం కేంద్రప్రభుత్వానికి మద్దతుగా ఉన్న రాష్ట్రాలకు పెద్దమొత్తంలో నిధులు కేటాయించి,మిగత రాష్ట్రాలకు మొండి చేయి చూపడం తగదన్నారు.కార్యక్రమంలో నేతలు గూడ ఐలయ్యగౌడ్, సీపీఎం లక్ష్మణ్, సీపీఐ ఉమమహేశ్వరరావు, క్రిష్ణ గౌడ్, జంగిర్, ఆంజనేయులు, సతీష్‌బాబు, నాగరాజు, జనార్ధన్, జ్యోతి, లలిత, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేంద్రం తీసుకొచ్చింది ప్రజావ్యతిరేక బడ్జెట్

జగద్గిరిగుట్ట : రైతు, కార్మిక, పేదలతోపాటు అన్నివార్గలకు కేంద్రబడ్జెట్ వ్యతిరేకంగా ఉందని సీపీఐ నేతలు విమర్శించారు. ఏసీటీయూసీ నేతృత్వంలో జగద్గిరిగుట్టలో బుధవారం నిరసన ర్యాలీతీశారు. కార్మికసంక్షేమం గాలికొదిలేసి రైతులకు వ్యతిరేకంగా నాలుగు కోడ్‌లు అమలు చేయాలనడం తగదన్నారు. ప్రజలు బీజేపీ పాలన, బడ్జెట్‌తీరుపై ప్రశ్నించడంతోపాటు ఉద్యమించాలని సూచించారు. సంఘం ప్రతినిధులు ఏసురత్నం, హరినాథరావు, చల్లపల్లిరాములు, సాయిలు, బాబు, ఓ. రాములు పాల్గొన్నారు.

నాగారం అటవీ ప్రాంతంలో చెలరేగిన మంటలు

మేడ్చల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 5: దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న నాగారం అటవీ ప్రాంతంలో 700 ఎకరాల్లో నీలగిరి చెట్లు ఉన్నాయి. ఎండిపోయిన కొమ్మలు, ఆకులకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పుపెట్టడంతో బుధవారం మంటలు చెలరేగాయి. విషయం తెలుసుకున్న కీసర ఫారెస్ట్ రేంజ్ అధికారి విష్ణువర్ధన్ రావు, సిబ్బంది అగ్నిమాపక శకటానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శకట సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చే ప్రయత్నం చేసున్నారు. రెండు రోజులుగా మంటలను అర్పివేస్తున్నామని, మంటల పూర్తిగా అదుపులోకి వచ్చాయనిఫారెస్ట్ అధికారి విష్ణువర్ధన్ రావు అన్నారు.

మంటల్లో కాలిపోయిన చెట్లు

వివిధ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, ఫిబ్రవరి 5: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ అప్లైడ్ న్యూట్రిషన్, ఎమ్మెస్సీ స్పోర్ట్స్ న్యూట్రిషన్ కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును ఈ నెల 10వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.300 అపరాధ రుసుముతో 13వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.